



విజయవాడ నుంచి వచ్చిన ఆర్టీసి బస్సు తెల్లవారు ఝాము నాలుగు న్నర గంటలకు నల్గొండ క్రాస్‌రోడ్డు వద్ద ఆగింది. ఆటో డ్రైవర్లు బస్సు ద్వారం వద్ద గుమిగూడారు. బస్సు లోంచి సుశీల సూట్‌కేసుతో దిగింది. 'ఆటో కావాలా!' అంటూ ఆటో డ్రైవర్లు ఆమెను చుట్టుముట్టారు. సుశీలకు భయం వేసింది. నగరం ఆమెకు కొత్త కావడంతో భయపడింది. మౌనంగా ముందుకు నడిచింది. ఇద్దరు ముగ్గురు ఆటో డ్రైవర్లు కొంత దూరం ఆమెను వెంబడించారు. ఎలాంటి స్పందన లేక పోవడంతో ఆటో డ్రైవర్లు తిరిగి వెళ్ళారు. మరో ఆటోవాలా ఆమెను వెంబడించాడు.

ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆటో డ్రైవర్లు తిరిగి వెళ్ళారు. మరో ఆటోవాలా ఆమెను వెంబడించాడు. సుశీల భోరున ఏడ్చింది. సుశీల ఒంటరిగా నగరం వచ్చినట్టు గ్రహించాడు. ఆటో డ్రైవరు శ్రీనివాసరెడ్డి సుశీల పట్ల సానుభూతి ప్రదర్శించాడు. సుశీలను ఆటో ఎక్కించుకున్నాడు. ఆటో వేగంగా వెళ్ళింది. సుశీల ఆటోలోంచి దిగింది. "ఎవరండీ ఈమె" ఆటో డ్రైవర్ భార్య సుశీల వంక ప్రశ్నార్థకంగా చూసింది.

"పాపం తనకు ఏ ఆధారం లేదట. విజయవాడ నుంచి బ్రతుకుదెరువు కోసం వచ్చిందట. బస్సు దిగగానే ఏడుస్తుంటే, జాలిపడి మన ఇంటికి తీసుకువచ్చాను. కొంతకాలం మన ఇంట్లోనే ఉంటుంది. ఏమైనా ఆధారం దొరికిన వెంటనే వెళ్ళిపోతుంది." ఆటో డ్రైవర్ భార్య మారు మాట్లాడకుండా సుశీలను లోపలికి ఆహ్వానించింది.

★ ★ ★

నెల రోజులు గడిచిపోయాయి. సుశీలకు గతం గుర్తుకువచ్చింది. అనారోగ్యంతో బాధపడుతున్న తల్లి, చెల్లెలు గుర్తుకు వచ్చారు. తల్లిదండ్రులను పోషించలేని బ్రతుకు వ్యర్థం అనుకుంది. బ్రతుకు మీద నిరాశ పెరిగింది. తిరిగి ఇంటికి వెళ్ళి అనారోగ్యంతో ఉన్న తల్లితో పస్తులు ఉండడం నయం అనిపిస్తోంది. సుశీల తన నిర్ణయాన్ని ఆటో డ్రైవర్ శ్రీనివాసరెడ్డి, భార్య ఇందిరలకు తెలిపింది. దంపతులు ఇరువురు సుశీల నిర్ణయానికి బాధపడ్డారు. కొంతకాలం వేచి ఉండమని కోరారు. సుశీల మనస్సులోనే వారి ఉదార స్వభావానికి కృతజ్ఞతలు తెలుపుకుంది.

★ ★ ★

అర్థరాత్రి సుమారు ఒంటిగంట సమయం. నగరం గాఢనిద్రలో ఉంది. సుశీల ఒక నిర్ణయానికి వచ్చింది. ఒంటరిగా ఆపదలో ఉన్న కన్నెపిల్ల కన్పిస్తే వెకిలి చూపులు చూసే ఈ సమాజంలో శ్రీనివాసరెడ్డి లాంటి మంచి మనుషులు ఉండడం మన దేశానికే గర్వకారణం. ఎన్నో అవకాశాలు వచ్చినప్పటికీ సుశీల పట్ల శ్రీనివాసరెడ్డి ఎలాంటి వెకిలిచేష్టలు చేయలేదు. పైగా ఆమెను ఆదరించి సహాయపడ్డాడు. సుశీల మనస్సులోనే శ్రీనివాసరెడ్డికి నమస్కరించింది. శ్రీనివాసరెడ్డి దంపతులు గాఢనిద్రలో ఉన్నారు. సుశీల మౌనంగా లేచి నిల్చుంది. తన బట్టలు సర్దుకుంది. ఎంతకాలం ఒక పరాయి కుటుంబానికి భారంగా ఉండాలి. అసలు నేను ఎవర్ని? నన్ను వీళ్ళు ఎందుకు ఆదరించాలి. నిస్వార్థంతో నన్ను చేరదీశారు. నాకు మూడు పూటలా అన్నం పెట్టారు. దేవుడు వీరి కుటుంబాన్ని బాగా చూడాలని సుశీల మనస్సులో భగవంతుణ్ణి వేడుకుంది. శ్రీనివాసరెడ్డి పాదాలకు నమస్కారం చేసి బయటకు నడిచింది.

సుశీల అర్థరాత్రి ఒంటరిగా వీధిలోకి అడుగుపెట్టింది. ఎక్కడికి వెళ్ళాలో ఇంకా నిర్ణయించుకోలేదు. కుక్కలు మొరుగుతున్నాయి. భయంకరమైన చీకటి, వీధి నిశ్శబ్దంగా ఉంది. సుశీల భయంగా అడుగులు ముందుకు వేసింది. దాదాపు పది నిమిషాల తర్వాత మెయిన్‌రోడ్డుకు చేరుకుంది. మరి కొంత దూరం నడిచింది. ఎవరో తనను వెంబడిస్తున్నట్లు అలికిడి కలిగింది. వెనక్కి తిరిగి చూసింది. ఎవరో మహిళ తనను అనుసరిస్తున్నట్లు గ్రహించింది. అడుగుల వేగం పెంచింది. మరల వెనుదిరిగి చూసింది. మహిళ కూడా అడుగుల వేగం పెంచింది. సుశీలకు వెన్నులోంచి భయం పుట్టుకు వచ్చింది. ఒక్కసారి ఆగి మరల వెనుదిరిగి చూసింది. ఆ మహిళ కూడా ఆగింది. మనస్సులో ఆంజనేయ దండకం చదువుకుంది. వెనుదిరిగి చూసింది. మహిళ అదృశ్యమైంది. సుశీలకు మరింత భయంవేసింది. తనను ఇప్పటి దాకా వెంబడించింది పిశాచం అని అప్పటికి అర్థమైంది. ఒక్కసారి కుప్పకూలింది. మరల ధైర్యం తెచ్చుకుని కొంత దూరం వేగంగా నడిచింది. సిటీ బస్సు స్టాప్ కనిపించింది. గట్టిగా ఊపిరి పీల్చింది. బస్సు స్టాప్‌లో బెంచీ పైన కొంత సేపు సేద తీర్చుకుంది. ఇంతలో కునుకు పట్టింది. కొంత సేపటికి కళ్ళు తెరిచి చూసింది. పక్కనే మహిళ మరల కన్పించింది. మరల భయం. సుశీల దూరంగా జరిగింది. ఎక్కడికి వెళ్ళాలని ఆ మహిళ సుశీలను ప్రశ్నించింది. విజయవాడ వెళ్ళాలని చెప్పింది. సుశీల గురించి వివరాలు సేకరించిన మహిళ తన వెంట వస్తే జీవనభృతి కల్పిస్తానని చెప్పింది. సుశీల ఒక్క నిముషం ఆలోచించింది. ఇంటికి వెళ్ళినా నిరుద్యోగంతో బాధపడాల్సిందే. గత నెల రోజులు దేవుడు ఆటో డ్రైవర్ రూపంలో ఆదుకున్నాడు. ప్రస్తుతం దేవుడు మరో మహిళ రూపంలో తనను ఆదుకుంటున్నాడని మనస్సులోనే దేవుడికి కృతజ్ఞతలు తెలుపుకుంది. మారు మాట్లాడకుండా సుశీల ఆ మహిళ వెంట వెళ్ళింది. సుశీలకు ఆ మహిళ తన పేరు లక్ష్మిగా పరిచయం చేసుకుంది. ఇద్దరు కలిసి సిటీబస్సు ఎక్కారు. చార్మినార్ వద్ద బస్సు దిగారు. అక్కడనుంచి రిక్షా మాట్లాడుకుని షాయినాయత్‌గంజ్‌కు వెళ్ళారు. లక్ష్మి చిన్న ఇంట్లో ఉంటోంది. ఇంట్లోకి వెళ్ళడంతోనే సుశీల నిద్రలోకి జారుకుంది.

★ ★ ★

శ్రీనివాసరెడ్డి ఉదయాన్నే లేచి చూసేసరికి సుశీల కన్పించలేదు. బాత్‌రూమ్‌కు వెళ్ళిందిలే అనుకున్నాడు. ఆటో స్టార్ట్ చేసుకుని కిరాయికి వెళ్ళాడు. శ్రీనివాసరెడ్డి వెళ్ళిన అర్థగంటకు ఇందిర కూడా లేచింది. సుశీల కన్పించలేదు. శ్రీనివాసరెడ్డి తీసుకువెళ్ళి ఉంటాడులే అనుకుని తన పనిలో తాను నిమగ్నమై పోయింది. ఇంటి పని, వంట పని ముగించుకుని భర్త కోసం ఎదురుచూడసాగింది. మధ్యాహ్నం ఒంటి గంటకు శ్రీనివాసరెడ్డి భోజనానికి వచ్చాడు. ఇందిర సంతోషించింది. సుశీలకు ఉద్యోగం కుదిరింది అని మనస్సులో అనుకుంది.

"సుశీలకు ఉద్యోగం దొరికిందాయ్యా?" అంటూ ఇందిర శ్రీనివాసరెడ్డిని అమాయకంగా అడిగింది.

"సుశీల ఉద్యోగం ఏంటీ?"

"మరి సుశీలను ఎక్కడికి తీసుకు వెళ్ళావు" అని మరల అమాయకంగా ప్రశ్నించింది. "సుశీలను నేను తీసుకు వెళ్ళలేదు. నేను ఉదయాన్నే లేచి ఆటో తీసుకుని వెళ్ళాను" అంటే, "సుశీలను నీవు తీసుకు వెళ్ళలేదా? మరి సుశీల ఏమైంది". దంపతులు ఇద్దరూ ఖంగారుపడ్డారు.

ఇల్లంతా చూశారు. ఇంట్లో సుశీల బ్యాగ్ కూడా కన్పించలేదు. సుశీల ఇల్లు వదిలి వెళ్ళిపోయిందని గ్రహించారు దంపతులు ఇద్దరూ కంటనీరు పెట్టారు.

★ ★ ★

సుశీల ఉదయం పది గంటలకు నిద్ర లేచింది. అటూ ఇటూ కలియచూసింది. పరిసరాలు కొత్తగా కన్పించాయి. గబగబా లేచింది. బయటకు వెళ్ళి చూసింది. ఏదో కొత్త ప్రాంతానికి తాను వచ్చినట్లు గ్రహించింది. పది నిమిషాల తర్వాత అసలు విషయం గుర్తుకు వచ్చింది. తాను రాత్రి శ్రీనివాస రెడ్డి ఇల్లు విడిచిరావడం, దారిలో పిశాచం కన్పించడం, ఆ తర్వాత లక్ష్మి అంతా సినిమా రీలులాగా దర్శనమిచ్చాయి. సుశీల భోరున ఏడ్చింది. తనను ఆదరించిన శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని విడిచి వచ్చినందుకు మనస్సులోనే తనను తాను తిట్టుకుంది. లక్ష్మి అప్పటికే స్నానం చేసి ముస్తాబై కూర్చుంది. సుశీలను కూడా స్నానం చేయమంది. సుశీల స్నానం చేసి వచ్చిన తరువాత ఇద్దరూ కలిసి భోజనం చేశారు. సుశీల బాగా అలసిపోయింది. మరల నిద్రలోకి జారుకుంది. మధ్యాహ్నం రెండు గంటలకు ఏదో అలికిడి వినబడడంతో కళ్ళు తెరిచింది. కెవ్వున కేక వేసింది. అప్పటికి తెలిసింది తానో భయంకరమైన కూపంలో ఇరుక్కుపోయినట్లు. లక్ష్మి సర్దిచెప్పబోయింది. సుశీలకు అసహ్యం వేసింది. పారిపోయేందుకు ప్రయత్నించింది. లక్ష్మి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకుంది. భోరున ఏడ్చింది. దిక్కుతోచని సితిలో ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించింది. వీలు పడలేదు. వారం రోజుల తర్వాత లక్ష్మి బలవంతంగా సుశీలను పడుపువృత్తిలోకి దింపింది. మొదటి రాత్రి సుమారు వెయ్యి రూపాయలు ఇచ్చారు. ఐదు వందలు లక్ష్మి తీసుకుంది. మిగతా ఐదు వందలు సుశీలకు ఇచ్చింది. రోజులు దొర్లుతున్నాయి. ఇష్టం లేకపోయినా సుశీల పడుపువృత్తి చేయసాగింది. నెల రోజుల్లోనే పదివేల రూపాయలు సంపాదించింది. కాలంతో పాటు వేషం మార్చింది. లక్ష్మి తన మకాంను మెహిందీకి మార్చింది. అది రెడ్‌లైట్ ఏరియా.

★ ★ ★

మెహబూబ్‌కి మెహిందికి సుశీల రాకతో గిరాకీ పెరిగింది. దాదాపు 18 సంవత్సరాల యువతి మెహిందీలో అడుగుపెట్టినట్లు విస్తృతంగా ప్రచారం జరిగింది. మహ్మద్ జాఫర్ మెహిందీలో అడుగుపెట్టాడు. తన దృష్టి సుశీలపై పడింది. జాఫర్ సుశీల గదివైపు నడిచాడు. జాఫర్ సుశీల మనస్సును దోచుకున్నాడు. తనతో వస్తే పెళ్ళి చేసుకుంటానని చెప్పాడు. మొదట సుశీల నిరాకరించింది. ప్రతి రోజు జాఫర్ సుశీల దగ్గరికి వెళ్ళడంతో కొంత చనువు ఏర్పడింది. ఇరువురు ఒకరినొకరు అర్థం చేసుకున్నారు. సుశీల కూడా వ్యభిచారం నుంచి బయటపడి సంసారజీవితం గడపాలని భావించింది. సుశీల మెహిందీ నుంచి జాఫర్‌తో బయటకు నడిచింది. వివాహం ఘనంగా జరుపుకున్నారు. సుశీల సంసార జీవితం ప్రారంభించింది. తనకు నూతన జీవితాన్ని ప్రసాదించినందుకు జాఫర్‌ను ఎక్కువగా అభిమానించింది. ఏడాది తర్వాత సుశీల గర్భవతి అయింది. సుశీలను ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో చేర్పించారు. సుశీల ఆడపిల్లకు జన్మనిచ్చింది. తల్లి —పిల్ల బాగానే ఉన్నారు. సుశీల డిశ్చార్జ్ కాకముందే జాఫర్ తనకు పుట్టిన పసికందును రెండు వేల రూపాయలకు అమ్మివేశాడు. విషయం తెలుసుకున్న సుశీల తన బిడ్డ కావాలని జాఫర్‌ను నిలదీసింది. పోషించే శక్తి లేక బిడ్డను అమ్మివేసినట్లు జాఫర్ తెలిపాడు. సుశీల ఘొల్లున ఏడ్చింది. తన బిడ్డ తనకు ఎలాగైనా కావాలని రోదించింది. జాఫర్ అందుకు అంగీకరించలేదు. సుశీల పెట్టాబేడా సర్దుకుని మరల మెహిందీకి వెళ్ళింది. మరల లక్ష్మితో చేతులు కలిపింది. జాఫర్‌కు విపరీతమైన కోపం వచ్చింది. మెహిందీకి వెళ్ళాడు. సుశీలను తిరిగి తనతో రమ్మని కోరాడు. సుశీల నిరాకరించింది. కట్టుకున్న భార్య తన కళ్ళముందే పడుపు వృత్తి చేస్తుంటే ఉక్రోషం పెరిగింది. కోపంతో రెచ్చిపోయిన జాఫర్ పక్కనే ఉన్న మటన్‌షాప్‌లోని కత్తిని తీసుకుని సుశీలను భయపెట్టి పేట్లబురుజు పోలీస్ మైదానం వరకు ఈడ్చుకు వెళ్లాడు.




సుశీల ఘొల్లున ఏడ్చింది. తన బిడ్డ తనకు ఎలాగైనా కావాలని రోదించింది. జాఫర్ అందుకు అంగీకరించలేదు. సుశీల పెట్టాబేడా సర్దుకుని మరల మెహిందీకి వెళ్ళింది.

"పడుపు వృత్తిలోంచి బయటకు తీసుకువచ్చి నీకు ఒక విలువైన జీవితాన్ని ప్రసాదించాను, అలాంటి నన్ను విడిచి మరల వ్యభిచారం చేస్తావా?" అంటూ జాఫర్ కత్తితో విచక్షణారహితంగా సుశీల కడుపులో 19 పోట్లు పొడిచి హత్య చేశాడు. సుశీల చనిపోయిందని తెలుసుకున్న జాఫర్ నేరుగా చార్మినార్ పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి లొంగిపోయాడు.

పోలీసులు జాఫర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన సెషన్స్ జడ్జి పి. రాఘవేంద్ర ఐ.పి.సి. 302 సెక్షన్ కింద జాఫర్‌కు యావజ్జీవ కారాగారశిక్ష విధించారు. ●

## దివ్య... సంతోషం!

అది తన అభిమాన హీరోను తనుండే ఏరియాలో చూసిన సంతోషం ! 'కోక్' అడ్వర్టైజ్‌మెంట్‌లో అమీర్‌ఖాన్‌తో కలిసి నటించిన దివ్యా పాలత్ మొదటఅమీర్‌తో



యాడ్ అనగానే సంతోషం పట్టలేక ఎగిరి గంతులేసిందట. 'చల్ మేరే భాయీ' చిత్రంలో సల్మాన్‌తో కూడా నటిస్తున్న దివ్యకు 'అభిమాన' ఖాన్ అమీరేనట. ఆ అడ్వర్టైజ్‌మెంట్ తరువాత ఇద్దరూ మంచి మిత్రులయ్యారు. ఓ రోజు అమీర్ చిత్రం తాలూకు షూటింగు యాదృచ్ఛికంగా దివ్య ఉండే ప్రాంతంలో జరుగుతోంది. కారులో వెళుతున్న దివ్య ఆకస్మాత్తుగా అమీర్‌ను అక్కడ చూసింది. కార్లోంచి బయటికి గంతేసి, "అమీర్ ! అమీర్ !" అని కేకలు పెట్టుకుంటూ పరుగులు తీసిందిట అతనికేసి. ఇదేదో విచిత్రమని జనం పోగయ్యారు. వాళ్ళంతా వీళ్ళిద్దరి చుట్టూ మూగే లోపు అమీర్ తెలివిగా దివ్యను లాక్కెళ్ళి తన కారులోకి తోసి అతి వేగంగా పోనిచ్చాడట.

## మడొన్నా కొత్త జీవితం!

ప్రపంచ వ్యాప్తంగా పాప్ సంగీత ప్రియులను ఉర్రూతలూగించిన మడొన్నా ఇప్పుడు కొత్త ప్రపంచంలో విహరిస్తోంది. ఆ ప్రపంచం పేరు...లోర్డెస్. ఆమె



మూడేళ్ల కూతురు. 42 ఏళ్ల మడోన్నా తొలిచూలు బిడ్డ ఆ పాప. అమ్మ పోలికల్ని అచ్చుగుద్దినట్లు ఉంటుంది. పాడడం, రికార్డులు అమ్ముకోవడం...వీటికి మించి ఇంకో జీవితం ఉందన్న సంగతి నాకు లోర్డెస్ పుట్టాకే తెలిసింది. పెదవులకు ఏ కలర్ లిప్‌స్టిక్ మ్యాచ్ అవుతుందా అని ఆలోచిస్తూ మనుపటిలా నేను కాలాన్ని వృథా చేయడం లేదు. పాపను చూసుకుంటూ ఈ లోకాన్నే మర్చిపోతున్నాను" అంటోంది మడోన్నా. ఫిట్‌నెస్ ఇన్‌స్ట్రక్టర్ కార్లోస్ లియాన్‌కు, మడొన్నాకు కుదిరిన ఒప్పందం ప్రకారం 32ఏళ్ల కార్లోస్, మడొన్నాకు మాతృత్వం ప్రసాదించడానికి కొన్ని మిలియన్ డాలర్లను తీసుకున్నట్లు వినికిడి. ఆ ఒప్పంద ఫలమే మడొన్నా కుమార్తె లోర్డెస్.